జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 25, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

## క్రీడలలో గెలుపోటములు సహజం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
బండ్లగూడ జాగీర్ లో దర్గా ప్రీమియర్ లీగ్- 2025 క్రికెట్ టోర్నమెంట్
క్రికెట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 6లో.






# బీఆర్ఎస్ మళ్లీ... అధికారంలోకి రావడం ఖాయం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన చిప్పలపల్లి గ్రామస్తులు
- చిప్పలపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులని ఘనంగా సన్మానించిన
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సురమోని లలిత కుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ ఎర్ర లావణ్య ప్రవీణ్, వార్డ్ సభ్యులు, పి యాదగిరి, జి హరికృష? చారి, పి కవిత సురేష్, ఆర్ బాలకృష?, మానస నరసింహ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామ తాజా సర్పంచ్ సురమోని లలిత కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా వివరాలు3లో..

## శంషాబాద్‌కు ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలి

చార్మినార్ జోన్‌లో విలీనానికి వ్యతిరేకంగా సీపీఐ డిమాండ్
లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
ప్రభుత్వానికి సీపీఐ నేతల హెచ్చరిక
శంషాబాద్ లో నాలుగు డివిజన్లు చేయాలి
-సిపిఐ నాయకులు నర్రగిరి, ప్రభు ముదిరాజ్



## పారిశుద్ధ్యం పై అలసత్వం వహిస్తే చర్యలు

రోడ్లను శుభ్రం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి
తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించాలి
బండ్లగూడ జాగీర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్
కాళీ మందిర్, పిరం చెరువు, పిఎన్టి కాలనీలో పారిశుద్ధ పనులను పరిశీలించిన సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శరత్ చంద్ర


5లో..

## ఓ పార్టీకి చెందిన నాయకులకు రెండు, మూడు ఇళ్లను ఎలా ఇచ్చారు

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల కోసమా ధనికుల కోసమా
మళ్లీ సర్వే చేసి అర్హులైన స్థానికులకు మాత్రమే ఇవ్వాలని
సర్దార్ నగర్ లో డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద ఆందోళన చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు వివరాలు8లో..



## ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశాభివృద్ధి

**-సీబీఐ మాజీ జేడీ వి.వి.లక్ష్మీనారాయణ**



**హైదరాబాద్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** దేశ సమగ్రాభివృద్ధి అనేది విద్యార్థులు, ఉపాధ్యాయుల పురోగతిపై ఆధారపడి ఉంటుందని సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. నగరంలోని ఓ హోటల్ లో బుధవారం జరిగిన హైబిజ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్-25 కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు 20కి పైగా పురస్కారాలు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డా. ప్రీతిరెడ్డి, సెల్ కాన్ గ్రూప్ ఛైర్మన్, ఎండీ వై. గురుస్వామి నాయుడు, టీవీ-5 న్యూస్ డైరెక్టర్ శ్రీనివాస్ మూర్తి, లైఫ్ స్పాన్ ప్రతినిధి నరేంద్ర రామ్ నంబుల, టీజీ, ఏపీ ఐఓసీఎల్ సీజీఎం ఏఆర్వీ బద్రీనాథ్, హైబిజ్ టీవీ ఎండీ ఎం. రాజ్ గోపాల్, హైబిజ్ వన్ ఫౌండర్ ఎండీ డా. జె. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తూప్రా నూతన సర్పంచ్ గొల్లూరి రాజు ని సన్మానించిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం ఆంజనేయులు



**మహేశ్వరం డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** చిన్న తూప్రా నూతన సర్పంచ్ గొల్లూరి రాజు నిమాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం ఆంజనేయులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సా హవంతుడు యువకుడు గొల్లూరి రాజు సర్పంచ్ గా గెలవడం సంతో షంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలు ఎలాం టి సమస్యలు ఉన్న పరిష్కారం చేసి తనకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.

## క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డుతూ ఆ ఏసుప్రభు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, శాంతి, ప్రేమ బోధనలుగా ఏసుప్రభువు ఇచ్చిన సందేశంతో ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాం క్షించారు. అలాగే విద్యార్థులు జీవితంలో వారు అనుకున్నది సాధించాలని వారికి దేవుడి చల్లని దీవెనలు ఉండాలని కోరారు.

# అమీర్పేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**- అమీర్పేట గ్రామంలో ఆస్పత్రి ఏర్పాటు కోసం కృషి చేస్తా**
**- అమీర్పేట యువకులకు క్రీడా ప్రాంగణం వారి ఉద్యోగాల కోసం కృషి చేస్తా**
**- అమీర్పేట గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ**
**- సర్పంచ్ పోతుల మల్లమ్మ తనయుడు వార్డ్ మెంబర్ పోతుల నర్సింగ్**





**మహేశ్వరం, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** అమీర్పేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అమీర్పేట గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ సర్పంచ్ పోతుల మల్లమ్మ తనయుడు వార్డ్ మెంబర్ పోతుల నర్సింగ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అమీర్పేట్ గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ అన్నారు. ఈ సందర్భంగా పోతుల మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం, హాస్పిటల్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలు మహిళలు యువకులు అందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 22న సర్పంచుల ప్రమాణ స్వీకరణలో భాగంగా గ్రామ సమస్యలపై దృష్టి పెట్టి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పోతుల మల్లమ్మ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలు వాటర్ డ్రైనేజ్ సిసి రోడ్లు వీధిలైట్లు సమస్యలన్నిటిని పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని పోతుల మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్ అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానని నేను ప్రజల మనిషి ప్రజా సంక్షేమం ప్రజాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదు

**- బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు**
**- పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఅర్ఎస్ కాంగ్రెస్ కారణం**
**- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం ,షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేశ్,జాగృతి సీనియర్ నియోజకవర్గ నాయకులు చలసాని విషు?మూర్తి,నాగని ప్రకాశ్ తో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ టిఅర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో ‘నీళ్లు’ మొదటి అంశం. కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి ‘పాలమూరు-రంగారెడ్డి’ ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఅర్ఎస్ పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని వారు మండి పడ్డారు. ఇప్పుడు నిద్రలేసిన బిఅర్ ఎస్ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది అని మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని అన్నారు. బిఆర్ఎస్ బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు. కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఅర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు

# ఏసుక్రీస్తు బోధనలు శాంతికి సహనానికి చిహ్నం

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** ఏసు బోధనలు శాంతికి సహనానికి చిహ్నాలని, యావత్ ప్రపంచ మానవాళి ఆచరించదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మూసాపేట జనతా నగర్ లోని న్యూ అపోలిస్టిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి కెపిహెచ్బి బస్ స్టాప్ లో నిర్వహించిన 16వ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా ఆయన తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరి సతీష్‌రెడ్డి, కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష? రాజ్ పుత్, పాస్టర్ జర్జ్ హెర్బట్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రావు, మేకల మైఖేల్, యేసు రాజు, గొట్టిముక్కల వెంకట్, పొన్నం రజిత, యూత్ అధ్యక్షులు సలీం, డేవిడ్, అబ్బాస్, సంజయ్, నారాయణ, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శివాలయం ముందు ఉన్న చికెన్ సెంటర్ ను వెంటనే తొలగించాలి



రాష్ట్ర నాయకుడు సాయి కుమార్, డివిజన్ కార్యదర్శి రజిని, మాజీ అధ్యక్షుడు నర్సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, యాదగిరి, సునీల్, సుభాష్, శంకర్, మహేందర్, శ్రీకాంత్, సునీల్ కుమార్, కరణ్ కుమార్, రమేష్, వెంకట్, శ్రీశైలం, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## - జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు బాలు యాదవ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** దీనబంధు కాలనీలో గల శివాలయం ముందు ఉన్న చికెన్ సెంటర్ తో వచ్చే భక్తులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే చికెన్ షాప్ ను తీసివేయాలని బిజెపి నాయకులు బాలు యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ తిరబందు కాలనీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో గల శివాలయం ముందు ఏర్పాటుచేసిన చికెన్ సెంటర్ తో భక్తులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని, స్థానిక భక్తులు చికెన్ సెంటర్ ను ఆ ప్రదేశం నుండి తొలగించాలని పదేపదే అభ్యర్థించినప్పటికీ ఏ పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు కూకట్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలు యాదవ్‌కు ఫోన్‌లో సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బిజెపి నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని, జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు బండ కుమార్, జివిఎస్ శ్రీకాంత్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు రాజిరెడ్డి, రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ చారి, డివిజన్ ఉపాధ్యక్షురాలు కవిత,

# ఓ వ్యక్తి అనుమానాస్పద మృతి



**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి సీఐ కె.వి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం నూజివీడు, ఏలూరు జిల్లాకు చెందిన జగవరపు సుధీర్ రెడ్డి (44), తండ్రి లేటు వెంకట నాగిరెడ్డి కూకట్ పల్లి లోని ఈనాడు సొసైటీ, ఈనాడు హైట్స్ ప్లాట్ నెంబర్ 103 లో నివాసం ఉంటూ ప్రవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా మృతుడికి 2006వ సంవత్సరంలో ప్రసన్న (38) తో వివాహం జరిగింది. వాళ్ళకి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. తరచుగా భార్యాభర్తల మధ్య అప్పుడప్పుడు వివాదాలు జరుగుతూ ఉండేవి. మంగళవారం రాత్రి తాగిన మైకంలో సుమారు 12:30 గంటలకి మంచం మూలకి ఉన్న కర్ర తగలడం వలన మరణించాడు. మృతుడి అక్కసునీత ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

## - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
## - బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన చిప్పలపల్లి గ్రామస్తులు
## - చిప్పలపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులని ఘనంగా సన్మానించిన
## - మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం డిసెంబర్ 24,( ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సురమోని లలిత కుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ ఎర్ర లావణ్య ప్రవీణ్, వార్డ్ సభ్యులు, పి యాదగిరి, జి హరికృష? చారి, పి కవిత సురేష్, ఆర్ బాలకృష?, మానస నరసింహ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం చిప్పలపల్లి గ్రామ తాజా సర్పంచ్ సురమోని లలిత కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆహ్వానించారు. బిఆర్ఎస్ లో చేరిన వారు పి. యాదగిరి, మానస నరసింహ, జి. హరికృష? చారి, బిక్షపతి, యాదయ్య, శ్రీను, వెంకటేష్, ఎర్ర శేఖర్ మరియు గ్రామస్తులు తదితరులు



పాల్గొన్నారు. వారికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే కొనసాగుతుందని, మళ్లీ ప్రజల పరిపాలన, బీఆర్ఎస్ పాలన త్వరలోనే రాబోతుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేంద్ర ముదిరాజ్, మాజీ సర్పంచ్ శేఖర్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కుకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని ప్రజ్ఞా స్కూల్ లో కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో మునికృష? మినీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా శ్రీధర్ రెడ్డి వీరితో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థిని, విద్యార్థులందరికీ మినీ క్రిస్మస్ వేడుకలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఆ దేవుని ఆశీర్వాదంతో విద్యారంగంలో ముందుకు వెళుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, ములుగు కిరణ్, మోజస్, గంగుల రాజిరెడ్డి, మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, సత్యప్రసాద్, వెంకట్రావు, పుల్లారావు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఉమ్మడిగా చెక్ పవర్

## రద్దు వార్తలు అవాస్తవం - పార్టీలకు అతీతంగా పల్లెల అభివృద్ధి
## కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బి ఆర్ ఎస్ నేతల అవాస్తవాలు
## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ అవాస్తవాలు, సత్య దూరమైన ప్రకటనలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ నేతలపై లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఈ సందరరేగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం లో గంగపుత్రులు, ముదిరాజులు, చేపల పెంపకంపై ఆధారపడ్డ కుటుంబాలకు చేయుతనివ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. ప్రతీ ఇంటికి సంక్షేమం అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్, రేషన్ సన్నబియ్యం – కార్డులు, బస్సు ప్రయాణం, మహిళా రుణాలు, రైతు భరోసా, రుణ మాఫీ, గ్యాస్ సిలిండర్, లక్షలాది మంది రోగులకు సిఎంఆర్ఎఫ్ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని కె ఎల్ ఆర్ అన్నారు. ప్రజా పాలన లో సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తూనే రాష్ట్ర అభివృద్ధికి ఎక్కడా డోకా లేకుండా సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల విస్తరణ, ఫ్యూచర్ సిటి పనులు, విద్య – వైద్యం, ఉద్యోగ – ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని కిచ్చెన్న స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

## - కార్పొరేటర్ మొద్దు లచి రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పద్మావతి కాలనీలో రూ. 22 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ పనులు, అలాగే సాహెబ్ నగర్ పటేల్ గూడ గ్రామంలో రూ. 22 లక్షలతో మరమ్మతులు చేపడుతున్న సంక్షేమ సంఘం భవనం నిర్మాణ పనులను బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ బుధవారం నాడు మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే అన్ని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, పటేల్ గూడ గ్రామ అధ్యక్షులు బోడ శేఖర్ ఆనంద్, అనంత వేణి కాలనీ అధ్యక్షులు అశోక్, పద్మావతి కాలనీ ప్రధాన కార్యదర్శి కిషన్, ప్రధాన కార్యదర్శి బోడ ధశరథ, ఉప్పల బాబు, కొంగర జంగయ్య, ట్రెజరర్ జెనిగె అశ్విన్ కుమార్, జెనిగె నరసింహ, బోడ అంజయ్య, జెనిగె మొగిలే, కొంగరి అంజయ్య మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష?వర్ధన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## తుకారాం గేట్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసంలో అయ్యప్ప స్వామి పూజ

### అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం తుకారాం గేట్‌లోని తన నివాసంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందరరేగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములతో కలిసి బిక్ష (అన్నప్రసాదం) స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు, భక్తులు ఎమ్మెల్యే శ్రీగణేష్ కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంత వాతావరణంలో జరిగింది.

## వెస్లీ టీచర్స్ కాలనీలో క్రిస్మస్ సందడి

### - విద్యుత్ కాంతులతో ముస్తాబైన వెస్లీ చర్చ్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి వెస్లీ టీచర్స్ కాలనీలోని చర్చ్ క్రిస్మస్ పండుగకు సుందరంగా బుధవారం ముస్తాబైంది. విద్యుత్ దీపాల అలంకరణలు, క్రిస్మస్ ట్రీలతో చర్చ్ పరిసరాలు సందడిగా మారాయి. యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటున్నారు.

## బీసీ జనభోజన మహోత్సవం విజయవంతం చేయండి

### - బీసీ కులాల సమన్వయ సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురంలోని అనన్య ఎకో రిసార్ట్స్, జింకల పార్క్ ప్రక్కన, ఆటో నగర్, వనస్థలిపురం, ఎల్ బీ నగర్, హైదరాబాద్,తేదీ: 28,న ఆదివాంసమయం: ఉ 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు. కార్యక్రమం నిర్వహించ బోతున్నామని బీసీ కులాల సమన్వయ సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ఈ సందరరేగా అన్నారుతెలంగాణ రాష్ట్రంలోని 130 బీసీ కులాల సాంస్కృతిక ఐక్యత, ఆర్థిక స్వావ లంబన, రాజకీయ సాధికారతకై పునాదిగా అనేక ఉద్యమాలకు ఊపిరిపోయిన ఎల్. బి. నగర్ గడ్డ మీద సబ్బండ బీసీ కులాల ఉద్యమాన్ని "కలసి తిందాం – రాజ్యాధికారాన్ని పంచుకుందాం" అన్న నినాదంతో బీసీ జన భోజనాల మహోత్సవం కార్యక్రమాన్ని మీ అందరి సహకారంతో నిర్వహించ తలపెట్టాము. కావున మీరు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయగలరని అని ఈ సందరరేగా అన్నారు

# శంషాబాద్‌కు ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలి

### చార్మినార్ జోన్‌లో విలీనానికి వ్యతిరేకంగా సీపీఐ డిమాండ్

### లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ప్రభుత్వానికి సీపీఐ నేతల హెచ్చరిక

### శంషాబాద్ లో నాలుగు డివిజన్లు చేయాలి

### -సిపిఐ నాయకులు నర్రగిరి, ప్రభు ముదిరాజ్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** శంషాబాద్‌కు ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్ర గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం అన్యాయమని, శంషాబాద్ లో ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేసి, శంషాబాద్ మున్సిపాలిటీలో నాలుగు డివిజన్లు చేయాలన్నారు. శంషాబాద్ మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్, ప్రధాన వాణిజ్య కేంద్రాలు, అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతాన్ని చార్మినార్ జోన్‌లో కలపడం న్యాయమా? అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలకు న్యాయం జరగాలంటే శంషాబాద్ మున్సిపాలిటీలో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే" అని స్పష్టం చేశారు. శంషాబాద్ ప్రాంతంలో వేలాది మంది కార్మికులు, సామాన్య ప్రజలు నివసిస్తున్నారు. ప్రత్యేక జోన్ హోదా లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు అని అన్నారు. ప్రత్యేక జోన్ కల్పించకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నూతన పైప్ లైన్

### -మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### - మైలార్దేవుపల్లి డివిషన్‌లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేస్తామని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవుపల్లి గ్రామం, బృందావన్ కాలనీ, టాటా నగర్, ప్రగతి కాలనీ నుంచి వచ్చే డ్రైనేజ్ నీటి సమస్య వల్ల చాలా రోజుల నుంచి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ ప్రజలు తెలియజేయడంతో సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటిస్తూ సీవరేజ్ పైప్ లైన్ వ్యవస్థ,మంచినీటి పైప్ లైన్ నుంచి వచ్చే వాటర్ పైప్లైన్ వ్యవస్థ సరిపడ లేనందువల్ల డౌన్ ప్రాంతం లో ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నమని తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సీవ రేజ్ పైప్ లైన్, స్ట్రీమ్ వాటర్ లైన్ సరిపడ పెద్దదిగా నూతన పైప్లైన్ కోసం ఇష్టమేట్ ప్రాధిపదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా పైప్ లైన్ వెళ్ళే దారిలో సంబంధిత బస్తీ వాసులతో చర్చించి నూతన పైప్ లైన్ పనులు ప్రారంభం అవుతాయి పనుల ప్రణాళిక పై బస్తీ వాసులతో చర్చించాం అన్నారు. అదే విధంగా ప్రజల ఇబ్బందుకు గమనించి పైప్ లైన్ వేసే దారిలో ప్రైవేట్ ల్యాండ్ వారితో చర్చించి సమస్య పై పూర్తి అవగాహన కల్పిస్తూ వారితో చర్చలు జరపడం జరిగిందని, దీనికి సానుకూలంగా స్పందిస్తూ ప్రజల కొరకు బస్తీ అభివృద్ధిలో భాగం పంచుకోవాలని తెలియజేశారు. వీలు అయినంత త్వరగా పనులను ప్రారంభమయ్యే విధంగా చూస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నర్సింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ సూపర్వైజర్ లోక్ నాథ్, రఘు నాయక్,మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, రావుల భాస్కర్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, కొవ్వకుల బాబు, రాము యాదవ్, పుందర్ యాదవ్ యాదవ్, జై రామ్,దాస్, బిక్షపతి, ఎన్ను శంకర్ రెడ్డి, నరసింహ, మొగులైయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కరన్‌ను కలిసిన శంషాబాద్ జేఏసీ నాయకులు

### - ప్రత్యేక శంషాబాద్ ను జోన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చిన నాయకులు

**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జేఏసీ నాయకులు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్వి కర?న్ ను బుధవారం గ్రేట్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి శంషాబాద్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని శంషాబాద్ జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ ని చార్మినార్ జోన్ లో కలపటం వలన ప్రజలకు కలిగే ఇబ్బందులను కమిషనర్ కు వివరించారు. దీనికి బదులుగా కమిషనర్ పరిశీలించి తగిన పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జేఏసీ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, జయసింహ,పవిత్ర సాగర్,రమేష్ రాథోడ్, రాచమల్ల వర్ధన్, పెదిరిపాటి మురళి, గుంటి చరణ్, విటల్ గౌడ్, అరవింద్, శేఖర్,మనీష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం పై అలసత్వం వహిస్తే చర్యలు

**రోడ్లను శుభ్రం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి**
**తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించాలి**
**బండ్లగూడ జాగిర్ జిహెచ్ఎంసి సర్కిల్**
**డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్**
**కాళీ మందిర్, పిరం చెరువు, పిఎన్టి కాలనీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శరత్ చంద్ర**









**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** పారిశుద్ధ్యంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని బండ్లగూడ జాగిర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్ర హెచ్చరించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని కాళీ మందిర్, మెయిన్ రోడ్ పబ్లిక్ టాయిలెట్స్, పిరంచెరువు కమాన్, పిఎన్టి కాలనీ ప్రధాన రహదారిపై పారిశుద్ధ్య పనులను స్వీపింగ్ పనులు డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించకూడదని అలసత్వం వహించినట్లు తేలిక చర్యలు తప్పవు అన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులు కూడా ఇండ్లలోని చెత్తను తడి చెత్తను పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. రోడ్లపై చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లను శుభ్రం చేసే సమయంలో వాహనాలు వస్తుంటాయని వాటిని గమనించకుండా చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. పరిశుద్ధ కార్మికులు అందరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు.

# మణికొండలో ఫుట్ పాత్ లపై డబ్బాలు, విద్యుత్ స్తంభాలను తొలగించాలి

**మణికొండలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి**
**మణికొండ జిహెచ్ఎంసి సర్కిల్ బిఆర్ఎస్ నాయకులు**
**మణికొండలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను**
**పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** మణికొండలో ఫుట్ పాత్ లపై డబ్బాలు, విద్యుత్ స్తంభాలను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ జిహెచ్ఎంసి సెల్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు ప్రధాన రోడ్డుతో పాటు కాలనీలో పర్యటించారు. ఈ సందరరేగా మాట్లాడుతూమణికొండ జిహెచ్ఎంసి సర్కిల్ లో ప్రజలు తీవ్ర ఇబ్బంది కరంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలలో ప్రధానముగా సెక్రటేరియట్ కాలనీ, సాయిరాం కాలనీ కూడలిలో ఇక్కడ ఒకవైపు నెలకొన్న వైన్స్, హెూటల్, బార్ లు, పాన్ డబ్బాలు, ఇంకొక ప్రక్కన హాస్పిటల్, రేణుక ఎల్లమ్మ దేవాలయాలతో పాటు చిరు వ్యాపారుల డబ్బాలు, విద్యుత్ సరఫరా చేసే కరెంట్ పోల్ లు అట్టి రోడ్డుకు ఆనుకొని ఫుట్పాత్లపై ఆటంకంగా ఉండడం కారణం కాగా, ప్రత్యేకంగా రద్దీ సమయాలలో అత్యవసర సేవలు అయిన అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు కూడా రాలేని పరిస్థితులు ఉన్నావని అన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న కొన్ని ఎలక్ట్రికల్ పోల్స్ పక్కకు జరిపి, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయకుండా ఫ్రీ లెఫ్ట్ టర్న్ కి అనుకూలంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ జిహెచ్ఎంసి సర్కిల్ అధికారి శివ సాయి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ సంతోష్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, సీనియర్ నాయకులు ముత్యాలు, కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబు రావు, చెరుకూరి బాలాజీ, బిందు, శ్రీధర్, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పోరాట ఫలితం...దిల్ ఖుష్ నగర్ బస్తీ వాసులకు బస్సు సౌకర్యం

**-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు సిపిఎం పార్టీ పోరాటం ద్వారా పరిష్కారం లభించిందని సిపిఎం పార్టీ బాలానగర్ మండల కారదర్శి ఐలాపురం రాజశేఖర్ తెలిపారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ బస్తీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో రాజశేఖర్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దిల్ ఖుష్ నగర్ బస్తీలో వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు నివసిస్తున్నప్పటికీ, సరైన బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని, ముఖ్యంగా ఉదయం, సాయంత్ర వేళల్లో పనులకు వెళ్లే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఈ సమస్యపై సిపిఎం పార్టీ నేతలు, కార్యకర్తలు బస్తీ వాసులతో కలిసి నిరంతర పోరాటం నిర్వహించామని, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు, ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు, నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల డిమాండ్ను బలంగా ముందుకు తీసుకెళ్లామని, దీని ఫలితంగా ఆర్టీసీ అధికారులు స్పందించి, దిల్ ఖుష్ నగర్ బస్తీకి బస్సు సౌకర్యం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజల ఐక్య పోరాటానికి వచ్చిన విజయం. ప్రజా సమస్యలపై పోరాడితే పరిష్కారం తప్పక సాధ్యమేనని, దిల్ ఖుష్ నగర్ బస్తీ వాసుల తరఫున ఈ పోరాటం ఇక్కడితో ఆగదని తెలిపారు. బస్సు సౌకర్యం ప్రారంభంతో దిల్ ఖుష్ నగర్ బస్తీ వాసుల్లో ఆనందం వెల్లివిరిసింది. బస్సు సౌకర్యం ప్రారంభమవడంతో స్థానికులు సిపిఎం పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

## మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవనప్రమాణాల పెంపు : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)** 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని వుడ్స్ ఎంక్లేవ్ నందు దాదాపు 90. 00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ. మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివ ృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివ ృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, వుడ్స్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ శివరామ కృష?, జనరల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయలేదని మందలించడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకున్న యువకుడు



**శంకర్ పల్లి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి )** శంకర్పల్లి మండలంలోని గోపులారం గ్రామానికి చెందిన కావలి అనిల్ కుమార్ (25) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం నాడు జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో సందరరేగా సాయికుమార్ అలియాస్ సాయులు అనే వ్యక్తి బిజెపి పార్టీ నుంచి సర్పంచ్ గా పోటీ చేయడం జరిగింది. అందులో ఆయన ఓడిపోయాడు ఈ విషయంపై ఆయన అనిల్ కుమార్ కి నాకు ఓటు వేయలేదని మందలించడంతో మనస్థాపానికి గురైన కావలి అనిల్ కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడుఈ విషయంపై మ ృతుడి అక్క తెలిపిన వివరాల ప్రకారం.... అనిల్ కుమార్ మరియు అనిల్ కుమార్ కుటుంబం మనకు ఓటు వేయలేదని వాడిని ఎప్పటికైనా చంపాలని మాట్లాడుకున్నట్టు ఆ విషయం సాయి కుమార్ విన్నట్టు వాళ్ళ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నన్ను ఎప్పటికైనా చంపేస్తారని మనస్తాపం చెంది ఈరోజు ఉదయం ఊరేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు... ఈ విషయం గమనించిన తన తల్లి వెంటనే చుట్టుపక్కల వాళ్ళకి పోలీసులకి సమా చారం ఇవ్వడంతో వెంటనే సంఘటన చేరుకున్న ఓట్ల పోలీసులు ప్రాణం ఉన్నదేమో అని నిపంతో శంకర్ పల్లి లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు అక్కడ పరీక్షించిన డాక్ట ర్లు మృతి చెందినట్లు తెలపారు .మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవకుడిని....తుంగతుర్తి రవి

**-కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నా బలం,**
**పీర్జాదిగూడ ప్రజలే నా బలగం**
**-సీనియర్ నాయకుల అండదండలు,**
**స్థానిక నాయకుల ప్రోత్సాహమే నాకు వరం**
**-పార్టీ ఆదేశాలిస్తే ఆచరిస్తా...పీర్జాదిగూడ ప్రజలకు సేవ చేస్తా...**
**-పీర్జాదిగూడ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తుంగతుర్తి రవి**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పరమావధిగా అనుక్షణం పార్టీ కోసం, ప్రజల క్షేమం కోసం నిబద్ధతతో పని చేస్తున్న నిత్య కృషివలుడు తుంగతుర్తి రవి. గత కెసిఆర్ పాలనలో ఎన్నో అవమానాలను, కేసులను సైతం ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే బలంగా, పీర్జాదిగూడ ప్రజలే తన బలగంగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అడుగుజాడల్లో వారి అండదండలతో ప్రజా సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపించారు తుంగతుర్తి రవి. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం అయిన తర్వాత పీర్జాదిగూడ సర్కిల్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతాడని కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. ఈ సందరరేగా తుంగతుర్తి రవి స్పందిస్తూ నాటి పిసిసి అధ్యక్షుడు, నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ఫూర్తితో, రాజకీయ రంగ ప్రవేశం చేసి ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నాను. టీపీసీసీ అధ్యక్షుడిగా ఆయన చేసిన కృషి, నేడు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు తనకు మరింత స్ఫూర్తిని సేవా దృక్పథాన్ని పెంపొందిస్తున్నాయని భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో స్థానిక కాంగ్రెస్ నాయకుల సహాయ సహకారాలతో, జిల్లా నాయకుల అండదండలతో రాష్ట్ర నాయకుల ఆదేశాలను, సూచనలు సలహాలను పాటిస్తూ, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను అందరిని సమన్వయపరచుకుంటూ పార్టీ కోసం, పీర్జాదిగూడ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సేవకుడిగా, ఒక సైనికుడిగా, నిబద్ధతగల నాయకుడిగా, పీర్జాదిగూడ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ నిర?యాన్ని శిరసావహిస్తూ పీర్జాదిగూడ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు.

# చిన్న తూప్రా గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా

**-గ్రామంలో యువతకు విద్యా ఉపాధి కల్పనకు కృషి చేస్తా**
**-గ్రామంలో డ్రగ్స్ అమ్మిన వారిని పట్టిస్తే 20,000 బహుమతి ప్రకటించిన - చిన్న తూప్రా గ్రామ సర్పంచ్ గోల్లూరి రాజు**



**మహేశ్వరం, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి )** చిన్న తూప్రా గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని చిన్న తూప్రా గ్రామ సర్పంచ్ గోల్లూరి రాజు అన్నారు. ఈ సందరరేగా చిన్న తూప్రా నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ అమ్మిన సేవించిన వారిని పట్టిస్తే 20వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని సర్పంచ్ రాజు ప్రకటించారు. గ్రామంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో 24 గంటలు పాటు ప్రజలకు అవసరానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. యువత కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఏ సమస్యతోనైనా నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమైన లక్ష్యం అని సర్పంచ్ రాజు అన్నారు.

# శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ పాఠశాలలో గణిత ప్రదర్శన, ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 24 ప్రజాజ్యోతి** హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో గణిత ప్రదర్శన, క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను మరియు గణిత పరిజ్ఞానాన్ని ప్రతిభా పాటవాలతో ఆవిష్కరించిన గణిత ప్రదర్శన (మ్యాథ్స్ ఎక్స్పో )ను భవ్యతతో నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు గణిత సూత్రాలపై ఆధారపడి రూపొందించిన మోడల్స్ , చార్టులు, పజిల్స్, ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన తల్లిదండ్రులు, గురువులు, అతిథుల నుండి విశేష ప్రశంసలు పొందింది. అదే సమయంలో పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను కన్నుల పండుగగా ఆనందంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అభినయిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సీజన్ యొక్క ప్రేమ ఆనంద సందేశాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం శ్రీ ఎం. వెంకట్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు విలువలపట్ల అవగాహనను పెంపొందిస్తాయని అన్నారు. కోఆర్డినేటర్లు శ్రీ జె. రవి కుమార్, శ్రీమతి రూబీనా, విద్యార్థుల కృషిని, ప్రదర్శనలో చూపిన ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రిన్సిపాల్ జె. కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, డీన్ ఉమాకాంత్, ఇన్‌చార్జ్‌లు రాజశేఖర్, అరుణ, ఏవో శేఖర్ బోధన సిబ్బంది అందరి సహకారం ముఖ్య కారణమైంది. పాఠశాల మేనేజ్‌మెంట్, గణిత ప్రదర్శన మరియు క్రిస్మస్ వేడుకలు విద్యార్థులలో చైతన్యం, సృజనాత్మకత మరియు ఆనందభావాన్ని పెంపొందించాయని పేర్కొంది.





# క్రీడలలో గెలుపోటములు సహజం

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**బండ్లగూడ జాగీర్ లో దర్గా ప్రీమియర్ లీగ్-2025 క్రికెట్ టోర్నమెంట్**
**క్రికెట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** క్రీడలలో గెలుపోటములు సహజమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో దర్గా ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన, రన్నర్, విన్నర్ క్రీడాకారులకు బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ట్రోఫీ అందజేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. గెలుపోవటం వలన సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. నిత్యం ఎంతో బిజీగా ఉండే ఈ రోజుల్లో క్రీడలను ప్రోత్సహించి క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం ఎంతో సంతోషం అన్నారు. గెలుపొందిన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషా?రెడ్డి, సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, స్థానిక నాయకులు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 28న బీసీ జన భోజనాలకు రండి తరలి రండి

**-రాష్ట్ర కన్వీనర్ కట్టా బబ్లూ గౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఈనెల డిసెంబర్ 28వ తేదీన హైదరాబాద్ వనస్థలిపురంలోని అనన్య ఎకో రిసార్ట్స్ టూరిజం పార్కులో బీసీ జన భోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ కట్టా బబ్లూ గౌడ్ జాతీయ బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు రాష్ట్రంలో ఉన్న 130 బీసీ కులాల మధ్య సమన్వయం సాధించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ బంధువులను ఆహ్వానించామని, అలాగే బీసీ నాయకులు మరియు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలిపారు. బీసీల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు పెద్ద ఎత్తున బీసీ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు: చిర్రా రవీందర్ యాదవ్

**-క్రీస్తు బోధనలు అనుసరణీయం**
**సకల జీవులపై కరుణ, నీతి, ప్రేమ, శాంతి, సహాయం, సహకారం, సహనం కోసం కృషి**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** లోకంలో పాపులను రక్షించి, ధర్మ స్థాపనకై యేసు ప్రభువు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రపంచ ప్రజలు భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. మానవాళి మనుగడకు ప్రతీకలైన సకల జీవులపై కరుణ, నీతి, ప్రేమ, శాంతి, సహాయం, సహకారం, సహనం మొదలగు మంచి గుణాలతో ప్రజలందరూ జీవించాలని క్రీస్తు బోధించాడు. జీవితంలో అనుసరణీయమైన క్రీస్తు బోధనలను అందరూ అనుసరించుచూ, దేవుని ఆరాధనతో క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ, శేరిలింగంపల్లి క్రైస్తవ సోదర, సోదరీమణులకు మరియు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం

**-మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**-రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలో జిహెచ్ఎంసి మీర్పేట్ సామ యాదిరెడ్డి గార్డెన్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు అంశంపై రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో కీలక నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, హరీశ్వర్ రెడ్డి, మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ కుమార్,సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సబితా ఇంద్రారెడ్డి చేసిన ముఖ్య వ్యాఖ్యలు పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టుపై తొలిసారిగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. పాలమూరు ప్రాజెక్టుపై కేసీఆర్ చెప్పిన వాస్తవాలను పక్కన పెట్టి కాంగ్రెస్ మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశాం. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. 90 శాతం పనులు పూర్తయినా మిగిలిన 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని పాలమూరు ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్ను వేసి, కనీసం చర్చ కూడా చేయలేదు. "పాలమూరు బిడ్డ"నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. తెలంగాణ రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం రెండు అతిపెద్ద ప్రాజెక్టులు ప్రారంభించింది కాళేశ్వరం, పాలమూరు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసుల కారణంగా ఆలస్యం జరిగింది, లేకుంటే ఎప్పుడో పూర్తయ్యేది. అన్ని కేసులు కొట్టివేసిన తర్వాత 30 వేల కోట్ల రూపాయలతో కేసీఆర్ పాలమూరు పనులకు శంకుస్థాపన చేశారు. 27 వేల కోట్లతో రిజర్వాయర్ల పనులు పూర్తయ్యాయి. ఇంకా రెండు కిలోమీటర్ల కాలువ తవ్వితే నీళ్లు వస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. పాలమూరు ప్రాజెక్టు పూర్తైతే 7 నియోజకవర్గాలకు సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రూపాయి కూడా కేటాయించలేదు, తట్ట మట్టి కూడా తీయలేదు. 45 టీఎంసీలు సరిపోతాయని మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాశారో ప్రజలకు చెప్పాలి. గత 10 ఏళ్లలో కేసీఆర్ రైతులకు ఉచిత కరెంట్, ప్రాజెక్టులు, రిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందించారు. కేసీఆర్‌ను విమర్శించడమే కాదు, ముందుగా మిగిలిన పనులు పూర్తి చేయాలని కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా కూలిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారు. సీఎం తన సొంత నియోజకవర్గానికి మాత్రమే నీళ్లు తీసుకెళ్లాలని చూస్తున్నారా? మిగతా నియోజకవర్గాలకు నీళ్లు అవసరం లేదా అని ఘాటుగా స్పందించారు. ఇట్టి అంశంపై కెసిఆర్ గారి అధ్యక్షతన మా కార్యచరణ కొనసాగుతుందని తెలిపారు.



# సొంత నిధులతో గ్రామంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు

**-గ్రామాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తాం**

**-భాకారం సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్**

**- 1 వ వార్డ్ సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి**



**మొయినాబాద్ :డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)** బాకారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో గ్రామ 1 వ వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి,సొంత నిధులతో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. ఈ సందరరేగా భాకారం సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాల నుంచి గ్రామాల్లో సర్పంచులు లేక సమస్యలు పెరిగిపోయాయి, అని వాటిని ఒక్కొక్కటిగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వారానికి ఒకటి సేవా కార్యక్రమం చేపడుతూ గ్రామని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. అనంతరం గ్రామ వీధుల్లో స్పీడ్ బ్రేకర్లు వేయించడం మంచి శుభ పరిణామమన్నారు. కొంతం నాగేశ్వర్ రెడ్డి ,ఉపేందర్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, 1 వ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, 5 వ వార్డ్ సభ్యులు ఉపేందర్ యాదవ్, నాయకులు ఎల్లని శ్రీకాంత్ గౌడ్, కొత్తపల్లి కృషా?రెడ్డి, రామ్ రెడ్డి, శివ, సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న రావిర్యాల సర్పంచ్ గా పబ్బతి బాలకిషన్ గౌడ్ ప్రమాణ స్వీకారం

**- ఉప సర్పంచ్ గా సద్దిపల్లి శిరీష శివారెడ్డి ప్రమాణ స్వీకారం**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 24 ప్రజాజ్యోతి** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని చిన్న రావిర్యాల లో నూతన గ్రామ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరింది. బుధవారం చిన్న రావిర్యాల గ్రామపంచాయతీలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్న రావిర్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా పబ్బతి బాలకిషన్ గౌడ్, ఉప సర్పంచ్ గా సద్దిపల్లి శిరీష శివారెడ్డి,వార్డు సభ్యులతో అబ్దుల్లాపూర్ మెట్టు రెవిన్యూ డిప్యూటీ తహసీల్దార్ కార్తీక్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందరరేగా పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ నేటి నుండి గ్రామానికి ఉచితంగా త్రాగు నీటిని అందిస్తానని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి పండుగ తర్వాత ప్రజల సమక్షంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి మూడు పోచమ్మ దేవాలయాలను నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. బొడ్రాయిని పైకి ఎత్తే కార్యక్రమాన్ని కూడా చేపడతామని,గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా



గెలిపించారు అదే నమ్మకంతో గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నా విజయానికి కృషి చేసిన గ్రామ ప్రజలకు,నా విజయమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించిన యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ సందరరేగా అభిమానులు నూతన సర్పంచ్ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపసర్పంచ్ సద్దిపల్లి శిరీష శివారెడ్డి మాట్లాడుతూ మేము నాయకులుగా ఈ పదవులను చేపట్టలేదని గ్రామానికి తమ వంతుగా సేవ చేయాలనే సంకల్పంతో సేవకులుగా ఉంటామన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులేనని అన్నారు. చిన్న రావిర్యాల గ్రామంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది,గ్రామంలోని ప్రజలు అభిమానులు యువకులు భారీగా విచ్చేసి సర్పంచ్ ఉప సర్పంచ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

# బాకారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**4వ వార్డు సభ్యులు బంది అనిల్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం**



**మొయినాబాద్ డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి)** బాకారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం వార్డు సభ్యులు బంది అనిల్ ముదిరాజ్ అన్నారు,గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామని బాకారం జాగీర్ 4వ వార్డు సభ్యులు బంది అనిల్ ముదిరాజ్ అన్నారు, గ్రామ అభివృద్ధినే నా ప్రధాన లక్ష్యంగా, ప్రజల సంక్షేమం నా ప్రధాన బాధ్యతగా భావించి, మొయినాబాద్ మండలం బాకారం గ్రామ 4వ వార్డు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ మండల్ తహసిల్దార్ గౌతమ్ కుమార్, మరియు బాకారం మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్, బాకారం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా హయత్ నగర్ నీలాద్రి హాస్పిటల్ 4వ వార్షికోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 24 ప్రజాజ్యోతి** హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న 100 పడకల కెపాసిటీ గల నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 4వ వార్షికోత్సవ వేడుకలను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. సందరరేగా హాస్పిటల్ నిర్వాహకులు డైరెక్టర్లు లతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందరరేగా నీలాద్రి హాస్పటల్ మేనేజ్మెంట్ జితేందర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,నవీన్ రెడ్డి,వినయ్ కుమార్,సునీల్ మాట్లాడుతూ న్యూరో,గ్యాస్ట్రో అన్ని వైద్య సేవలను అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో ఫుల్ టైం అందిస్తున్నారన్నారు. ఇప్పటివరకు పదివేల మందికి ఐపీ సర్వీసులు,ఓపి సర్వీసులు అందించడం జరిగిందని,మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో తాము ముందుకు వెళ్తున్నామన్నారు, న్యూరో అండ్ గ్యాస్ట్రో వైద్య సేవ లకు అన్ని ఇన్సురెన్సులను స్వీకరించడం జరుగుత ందని ,తమ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేస ుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్‌లో వినియోగదారుల దినోత్సవ అవగాహన సమావేశం

**- డిజిటల్ న్యాయవ్యవస్థతో త్వరితగతిన కేసులో పరిష్కారం**

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):** కమీషనర్ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో డిసెంబర్ 24, 2025 న వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ (సివిల్ సప్లై) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా వినియోగదారుల కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువుల రసీదులను తప్పనిసరిగా తీసుకోవాలని, నాణ్యత లోపం ఉన్న వస్తువులపై కన్స్యూమర్ ఫోరమ్‌లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ, డి సి ఎస్ ఓ, డి ఎం, డిసి ఓ లు, ఇతర అధికారులు, రేషన్ షాప్ డీలర్లు, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

## డిజిటల్ సేవలో ప్రతిభ కనపరిచిన విభాగాలను అభినందించిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** డిజిటల్ సేవల్లో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా ఐటీ సెల్, ఈ–కాప్స్ అధికారులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డీజీపీ వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న సందరరేగా ఎస్పీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో సీసీటీఎన్ఎస్ (వెర్షన్%--%1, 2) సాఫ్ట్‌వేర్‌ను సమర్ధవంతంగా అమలు చేస్తూ డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో విశేష కృషి చేసినందుకు రాష్ట్ర స్థాయిలో ఈ గుర్తింపు లభించింది. ప్రశంసలు అందుకున్నవారిలో జిల్లా ఐటీ హెడ్ కానిస్టేబుల్ ఎం. కేశవులు, పీసీ శివశంకర్, పరిగి పీఎస్ ఈ–కాప్స్ కానిస్టేబుల్ బక్క రెడ్డి, యాలాల పీఎస్ కానిస్టేబుల్ సందీప్ ఉన్నారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని అంకితభావంతో విధులు నిర్వహించడం గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇదే సూర్తితో పనిచేసి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## తలారి మహేష్‌ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొరేటి సుధాకర్

**బంట్వారం ,డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):** బంట్వారం మండల కేంద్రానికి చెందిన తలారి మహేష్ ఇటీవల యాక్సిడెంట్ కు గురైన బాధితున్ని బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోరటి సుధాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు.



# ఓ పార్టీకి చెందిన నాయకులకు రెండు,మూడు ఇళ్లను ఎలా ఇచ్చారు

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల కోసమా ధనికుల కోసమా
## మళ్లీ సర్వే చేసి అర్హులైన స్థానికులకు మాత్రమే ఇవ్వాలని
## సర్దార్ నగర్ లో డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద ఆందోళన చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు



**మహేశ్వరం, డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి)** ఓ పార్టీకి చెందిన నాయకులకు రెండు,మూడు ఒక్కొక్కరికి ఇళ్లను ఎలా ఇచ్చారని స్థానిక ప్రజల ప్రశ్నిస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల కోసమా ధనికుల కోసమా అని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం సర్దార్ నగర్ గ్రామం లో పేదలకోసం ఏర్పాటు చేసిన అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాటరీ పద్దతి ద్వారా ఎంపిక చేసి లబ్ధి దారులకు అందేలా చేశారు. కానీ నిబంధనల ప్రకారం ఎక్కడ గాని ఇంటి స్థలం ,భూములు లేకుండా అద్దె ఇంట్లో ఉంటున్నవారు మీసేవలో దరఖాస్తులు చేసుకోగా కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అలెర్ట్ అయ్యాయి. అలా వచ్చినవారికి ఇవ్వకుండా ఓ పార్టీకి చెందిన నాయకులే ఒక్కొక్కరు రెండు,మూడు ఇళ్లను తీసుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సర్దార్ నగర్ లో గత 20 సంవత్సరాలుగా స్థానికంగా ఉంటు రోజు వారి కూలీ చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుపేదలకోసం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్రూం ఇళ్లను బడా బడా నాయకులకు ఎలా ఇస్తారని స్థానిక బాధితులు ఆందోళన చేశారు. ఇప్పటికైనా మరొక సారి సర్వే చేయించి నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేసారు. గతంలో బిఆర్ఎస్ ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన నాయకులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కొక్కరికి రెండు మూడు కేటాయించారు. ఇల్లు లేని పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదు కానీ ధనికులు రెండంతస్తుల మూడంతస్తుల ఉన్నవారికి రెండు మూడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చాయి ఎలా ఇచ్చారు. ఇక్కడ పారదర్శక జరిగిందనేది అర్థమవుతుంది. పేరు పేదలకు అని ఇచ్చేది మాత్రం ధనికులకు ఈరోజు సర్దార్ నగర్ డబల్ బెడ్ రూమ్ వద్ద అగ్రహించిన పేద ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ పూర్తిగా మళ్లీ సర్వే చేసి అర్హులైన పేద ప్రజలైన స్థానిక ప్రజలకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబల్ ఇంట్లో పూర్తిగా రాజకీయం చేస్తూ ఉన్న వారికే ఇప్పిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాలమూర రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ వైఖరికి నిరసన బీఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష

**పరిగి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** పాలమూరు%--%రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వవైఖరికి నిరసనగా, భవిష్యత్ కార్యాచరణ పై బీఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో జరిగిన సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, రోహిత్ రెడ్డి, నాయకులు క్యామ మల్లేశ్, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాధారమని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేగంగా పనులు చేపట్టామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ పనులు వెంటనే పునఃప్రారంభించాలన్న డిమాండ్‌తో పాటు, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేయాలని ఈ సమావేశంలో నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటాలకు సిద్ధమవుతోందని నేతలు స్పష్టం చేశారు.



# క్రైస్తవులందరికీ క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు

## -శాంతికి సంకేతం జీసస్
## -నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు అంకిత్ అనురాగ్

**తాండూరు డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :–** నేడు ప్రపంచమంతా జరుపుకునే అత్యంత పవిత్రమైన దినం నేడు లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు వారు జన్మించిన దినోత్సవాన్ని పండుగల జరుపుకోవడం సంతోషకరమైన విషయమని తాండూర్ నియోజకవర్గ క్రైస్తవ మైనారిటీ చైర్మన్ అంకిత్ అనురాగ్ గుర్తు చేశారు. నేడు జరుపుకునే క్రిస్టమస్ పండుగ ను పురస్కరించుకొని నియోజకవర్గంలోని క్రైస్తవు లు అందరికీ మేరీ మేరీ హ్యాపీ మేరీ క్రిస్మస్ ఆనందంగా ఉండాలని కోరుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందరరేగా సెమీ క్రిస్మస్ను ఏర్పాటు చేసి అధికారికంగా సామూహిక విందు( సహా పంక్తి భోజనం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే నేడు జరుపుకునే క్రిస్టమస్ పండుగ వేడుకలలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలలో అధికారికంగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు చెప్తారన్నారు. నియోజకవర్గంలోని క్రైస్తవులందరూ సంతోషంగా పండుగను జరుపుకొని ఆనందోత్సవాలతో నూతన సంవత్సరములోనికి అడుగుడాల్సిన తరుణం ఉందన్నారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని పొందడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. నేటి ఉదయము నుండి సాయంత్రం వరకు నియోజకవర్గంలోని అన్ని చర్చిలలో ఆయా చర్చలకు చెందిన దైవ సేవకుల సమక్షంలో ఏసుక్రీస్తు స్తుతి గానాలతో



పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కేడీపీ జేఏసీ నాయకుల అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటు

**-కోస్గిలో సభ పెడితే కోడంగల్ లో అరెస్టు చేయడం ఏమిటి ?**

**-ప్రభుత్వానికి అరెస్టుల పైన ఉన్న చిత్తశుద్ధి కొడంగల్ అభివృద్ధిపై లేదా?**



**కొడంగల్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గిలో నూతన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తుంటే కోడంగల్ లో కేడీపీ జేఏసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని కేడీపీ జేఏసీ కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్ అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కోస్గిలో ఉండడంతో బుధవారం కోడంగల్ లోని కేడీపీ జేఏసీ కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, భీమ్ రాజు లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గికి వస్తున్న సందరరేగా కేడిపి జేఏసీ నాయకులు ఎటువంటి పిలుపునివ్వకుండానే ముందస్తుగా అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు, కోస్గిలో సభ ఉంటే కోడంగల్ లో అరెస్టు చేయడం పోలీసులు అతి ఉత్సాహం అన్నారు, కోస్గిలో వర్షం పడితే కోడంగల్ లో గొడుగు పట్టిన చందంగా ప్రభుత్వం వ్యవహారిస్తుందన్నారు, అప్పాయి పల్లిలో నిర్మిస్తామన్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఇక్కడే ఏర్పాటు చేయాలని మూడు నెలలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్న నిర్మించకుండా కోడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా కోడంగల్ పరిస్థితి ఉందన్నారు, అనేక సంవత్సరాలుగా కోడంగల్ అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా కోడంగల్ ఎమ్మెల్యేనే ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ తలరాత మారుతుందని ఆశించిన ప్రజలకు నిరాశనే ఎదురయింది అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కోడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే బహిరంగంగా వచ్చి ఏమేమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు, కోడంగల్ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే ఈ ప్రాంత బిడ్డలుగా పోరాటం కొనసాగిస్తుంటే అనేక నిర్బంధాలను ప్రయోగించి ఉద్యమాన్ని అనచాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే నోరు మెదపకుండా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆందోళన చేస్తున్నవారిపై లేనిపోని ఆరోపణలు చేయడం చూస్తుంటే కన్నతల్లినే మోసం చేస్తున్నట్లు ఉందన్నారు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల నాయకులు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఇక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వనికి కేడీపీ జేఏసీ అంటే ఎందుకు అంత భయం అవుతుందో అర్థం కావడం లేదన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ మండలాన్ని అభివృద్ధి చేయకుండా ఉంటే ఇటువంటి అవకాశం మళ్ళీ రాదని అభివృద్ధి చేయాలని కేడీపీ జేఏసీ నాయకులు అడుగుతుంటే అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నిర?యాన్ని వెనక్కి తీసుకుని మెడికల్ కళాశాల, సమీక ృత గురుకులాలను ఇక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారన్నారు.














## క్రీడలతోనే మానసిక ఉల్లాసం రెవరెండ్ పాస్టర్ ఏసుదాసు



**బంట్వారం,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పాస్టర్ ఏసుదాస్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,,,, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు, ఆటలు శరీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అభివరి?ంచారు, ఈ కార్యక్రమంలో పీడీలు సతీష్,అశోక్ కుమార్,నరేష్, చర్చి సభ్యులు ప్రశాంత్,గణేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువులో ఘనంగా క్రిస్మస్ తాత వేడుకలు





**మోమిన్ పేట డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**
మోహన్ పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో క్రిస్మస్ తాత వేడుకలను మంగళవారం పిలదేలియా ప్రార్థన సంఘస్తులు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి ఆటపాటలతో పలువురిని ఆకట్టుకున్నాయి క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీస్తు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో మునిదోనియా సంఘ కాపరులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## బంట్వారం మండల ప్రజలకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొరటి సుధాకర్

**బంట్వారం, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి):** బంట్వారం మండల ప్రజలకు క్రైస్తవ సోదరులకు, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు దొరేటి సుధాకర్ తెలియజేశారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,,,, క్రిస్మస్ పండుగను నేడు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ పవిత్ర దినం మీ కుటుంబంలలో సంతోషాన్ని నింపాలని కోరారు.

